
www.kalamjyothi.com
# కలంజ్యోతి
రేపటి కోసం
సోమవారం
12 మే 2025


## విలేఖరులు కావలెను


కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003

# టార్గెట్ పీవోకే

- మరే అంశంపై పాక్ తో చర్చల్లేవ్
- మధ్యవర్తుల అవసరం లేదు
- పాక్ తూటా పేలితే ఫిరంగి పేలుస్తాం
- త్రివిధ దళాలకు ఆదేశాలు
- ఆపరేషన్ సిందూర్ ముగిసిపోలే
- పాక్ దాడిచేస్తే.. వినాశకరంగా ప్రతి స్పందిస్తాం!
- అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్‌కు మోదీ స్పష్టీకరణ
- ఆపరేషన్ సిందూర్ తో బలమైన సందేశాన్నిచ్చాం
- ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే వారినీ వదలం
- టెర్రరిజం అంతమయ్యే వరకు ఒప్పందాల రద్దు కొనసాగింపు
- భారత్ కే మా మద్దతు : బలూచిస్థాన్




2లో



ప్రధాని నరేంద్ర మోదీ

Your dreams come true at...
## MOTHER'S LAND HIGH SCHOOL E/M
ESTD: 2003
P. Ramesh M.A. HPT Chairman
NURSERY to X CLASS ✦ IIT NEET & MEDICAL FOUNDATION ✦ DAY, SEMI RESIDENTIAL & RESIDENTIAL
Main Branch: Near Subhash Statue, Narsampet. ✆ 9959284472, 9704316282
HOSTEL CAMPUS: Beside Reddy Function Hall, Nekkonda Road, Narsampet.




OUR SSC - 2025 TOPPERS
545 544 540 538 536 536 522
518 517 510 504 501 500 500
499 498 497 495 495 492 487
478 473 469 468 468 456 453
448 448 443 441 437 426 420
417 415 411 411 411 387

ADMISSIONS ARE IN PROGRESS




PRAGATHI, Hnk. 98490 69555

మా ప్రత్యేకతలు
- మేనేజ్‌మెంటే ఉపాధ్యాయులుగా నిర్వహించబడుతున్న విద్యాసంస్థ
- ఆధునిక విద్యాబోధనకు డిజిటల్ స్మార్ట్ క్లాస్
- IIT & MEDICAL ఫౌండేషన్ కోర్సు
- యాజమాన్యం విద్యార్థులతో పాటు పాఠశాల క్యాంపస్‌లోనే ఉంటూ స్వీయ పర్యవేక్షణలో నడుపబడుతున్న ఏకైక విద్యాసంస్థ
- యోగా, మెడిటేషన్, క్విజ్ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు
- కారాటే, సెల్ఫ్ డిఫెన్స్ కోర్స్
- నర్సరీ విద్యార్థులకు ప్లేవే పద్ధతిలో విద్యాబోధన
- ABACUS, VEDIC MATHS
- శుచి, రుచికరమైన సంతులిత భోజన సదుపాయం
- చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ
- అతి సాధారణ విద్యార్థులను అసాధారణ విద్యార్థులుగా తీర్చిదిద్దడం మా ప్రత్యేకత
- మానవీయ, నైతిక విలువలతో కూడిన లౌకిక పరిజ్ఞానాన్ని అందించడం
- ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్‌కి ప్రత్యేక ప్రాధాన్యత.

అడ్మిషన్లు ప్రారంభమైనవి




P. Ramesh M.A. HPT Chairman


హాస్టల్ నందు పరిమిత సీట్లు

## మదర్స్‌ల్యాండ్ హైస్కూల్
ESTD: 2003

మెయిన్ బ్రాంచ్: సుభాష్ బొమ్మ దగ్గర, నర్సంపేట.
నర్సరీ నుండి 10వ తరగతి వరకు డే, సెమి రెసిడెన్షియల్ & రెసిడెన్షియల్
✆ 9959284472, 9704316282
హాస్టల్ క్యాంపస్: రెడ్డి ఫంక్షన్ హాల్ ప్రక్కన, నెక్కొండ రోడ్, నర్సంపేట







# టార్గెట్ పీవోకే

**కలంజ్యోతి ప్రతినిధి :**

పాక్ ఆక్రమిత కశ్మీర్( పీవోకే) తమ అంతిమ టార్గెట్ అని, దానికి మధ్యవర్తులు ఎవరూ అవసంర లేదని ప్రధాని నరేంద్ర మోదీ తేల్చి చెప్పారు. పీవోకేను భారత్‌కు అప్పగించడం మినహా పాకిస్థాన్‌కు మరో మార్గం లేదని ఆయన అన్నారు. కాశ్మీర్ అంశం పరిష్కరించుకునేందుకు తాము మధ్యవర్తిత్వం వహిస్తామని అమెరికా చెప్పిన వేళ ప్రధాని వ్యాఖ్యలు ఒక్కసారిగా హీటెక్కించాయి. కశ్మీర్ విషయంలో భారత్ వైఖరి ఎప్పుడూ ఒక్కటేనని మోదీ కుండబద్దలు కొట్టారు. కశ్మీర్ విషయంలో ఇంతకుమించి మాట్లాడేదేమీ లేదని సుస్పష్టం చేశారు. ఉగ్రవాదులను అప్పగించే విషయంపై పాక్ మాట్లాడితే.. మేమూ మాట్లాడతామన్నారు. ఇక త్రివిధ దళాల అధిపతులకు మోదీ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగిసిపోలేదని అన్నారు. పాక్ దాడులకు దిగితే.. భారత్ కూడా ఎదురు దాడి చేస్తుందని ప్రధాని మోదీ హెచ్చరించారు. భారత్, పాక్ ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన కొన్ని గంటలకే ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన ఆదివారం అత్యున్నత స్థాయి సమావేశం జరిగింది. ప్రధాని మోదీ నివాసంలో జరిగిన ఈ భేటీకి త్రివిధ దళాల అధిపతులు, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తోపాటు విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్ జయశంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఘాటైన వ్యాఖ్యలు చేశారు.

**తూటా పేలితే ఫిరంగి పేలుస్తాం..**

పాక్ కాల్పులకు దిగితే గట్టిగా బదులివ్వండంటూ త్రివిధ దళాల అధిపతులకు ప్రధాని మోదీ ఆదేశాలు జారీ చేశారు. అటు నుంచి తుపాకీ గుళ్లు వస్తే.. భారత్ నుంచి మిస్సైల్స్ ప్రయోగించాలని తెలిపారు. ఆపరేషన్ సింధూర్‌తో ప్రపంచానికి కొత్త సందేశం పంపామన్నారు.

ఉగ్ర శిబిరాల సహా హెడ్ క్వార్టర్స్‌ను ధ్వంసం చేశామని చెప్పారు. వైమానిక దాడుల తర్వాత పాకిస్థాన్ చేతులెత్తేసిందని ఆయన పేర్కొన్నారు. సింధూ జలాల ఒప్పందాన్ని సీమాంతర ఉగ్రవాదంతో ముడిపెట్టామని.. ఉగ్రదాడులు ఆగే వరకు ఒప్పందం నిలుపుదలలోనే ఉంటుందని ప్రధాని మోదీ వెల్లడించారు. కాగా ప్రధానమంత్రి సమావేశంలో కీలకమైన, కఠినమైన నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తుంది. ఉగ్రవాదంపై ఒకటే విధానమన్నారు. జీరో టోలరెన్స్ విధానంతోనే వ్యవహరిస్తామన్నారు. సింధు జలాల ఒప్పందంపై మాట్లాడేదే లేదన్నారు. పీవోకేను ముందుగా, మర్యాదగా భారత్‌కిచ్చేయాలన్నారు. పాక్ కబ్జా చేసింది నిజం కాదా? అని నిలదీశారు. పాక్ ఏదైనా దుందుడుకు చర్యలకు దిగితే మరోమారు సమాధానం ఇంతకంటే కఠినంగానే ఇస్తామని చెప్పారు. ఇప్పటికే త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛనిచ్చామని చెప్పారు.

**ఎదురుదాడే..**

భారత్ ఇప్పుడు స్వీయ రక్షణ విధానాన్ని కాకుండా ఎదురుదాడి విధానానికి దిగుతుందని స్పష్టం చేశారు. పాత పద్ధతులు, విధానాలు, ఒప్పందాలు ఇకపై చెల్లవన్నారు. ఇదే అంశాన్ని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌తో కూడా చెప్పినట్లు సమాచారం. ఓవైపు కాల్పుల విరమణ ప్రకటించాక తిరిగి పాక్ దాడులు చేయడం వెనుక ఆ దేశం దుర్బుద్ధి, దుర్నీతీ, ఉగ్రభావజాలాన్ని తెలియజేస్తుందన్నారు. ఇక వీటన్నింటినీ సహించే శక్తి, ఓపిక భారత్ కు, ప్రజలకు లేవన్నారు. చర్యకు బదులుగా ప్రతీచర్య విధానాన్నే అనుసరిస్తామని కుండబద్ధలు కొట్టారు.

**పాక్‌ను దెబ్బకొట్టాం..**

ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ మూడు లక్ష్యాలను సాధించినట్లు మోదీ పేర్కొన్నారు. సైనికంగా, రాజకీయంగా, మానసికంగా పాక్‌ను దెబ్బ కొట్టినట్లు తెలిపారు. ప్రతి రౌండ్‌లోనూ పాకిస్థాన్ పరిస్థితి మరింత దిగజారిందని, భారత్ చేతిలో ఓటమి పాలైందని వెల్లడించారు. పాకిస్థాన్ వైమానిక స్థావరాలపై భారత్ దాడి చేయగా.. ఇక పోరాడలేమని దాయాది దేశం మోకరిల్లిందన్నారు. ఇప్పటి వరకు చేసిన సైనిక చర్య కేవలం ట్రైలర్ మాత్రమేనని పూర్తి స్థాయిలో దిగిన పాక్ పరిస్థితి ఏంటో ఆలోచించుకోవాలన్నారు.

**పీవోకే ఇవ్వకుంటే రాజీ సాధ్యం కాదు..**

పీవోకే విషయం సమస్య పరిష్కారం కాకుంటే ఎటువంటి సంభాషణలు, సయోధ్య, రాజీ సాధ్యం కాదన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదానికి, ప్రోత్సహిస్తున్న దేశానికి బలమైన దేశాన్నిచ్చామని మోదీ చెప్పారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ తమదేశంపై ఉసిగొలిపే వారిని కూడా లక్ష్యంగా చేసుకుంటామని మోదీ స్పష్టం చేశారు.

**భారత్ కే మా మద్దతు : బలూచిస్థాన్**

పాకిస్తాన్ సైన్యంతో యుద్ధం చేస్తున్న బలూచ్ లిబరేషన్ ఆర్మీ సంచలన ప్రకటన చేసింది. భారత్ కు మద్దతు ప్రకటించింది. భారత్ పాకిస్తాన్ పై దాడి చేయాలని బీఎల్ఏ ఒక లేఖ జారీ చేసింది. రేపు పాకిస్తాన్ తో భారత్ చర్చల నేపథ్యంలో బలూచ్ లిబరేషన్ ఆర్మీ ప్రకటన కీలకంగా మారింది. చర్చల అనంతరం పాకిస్తాన్ పై భారత్ నిర్ణయాత్మక చర్య తీసుకుంటే అందుకు తాము మద్దతిస్తామని వెల్లడించింది. భారత్ కు సైనిక శక్తిగా నిలుస్తామని.. పశ్చిమ సరిహద్దు నుంచి పాక్ పై దాడి చేస్తామని స్పష్టం చేసింది. పాక్ ను ఉగ్రవాద దేశంగా గుర్తించాలని బలూచ్ లిబరేషన్ ఆర్మీ డిమాండ్ చేస్తుంది. పాకిస్తాన్‌లో 40 శాతం భూభాగం తమదేనని, తమకు ప్రత్యేక దేశం కావాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే పాకిస్తాన్ ప్రభుత్వంపై తిరుగుబాటు మొదలుపెట్టారు. అవకాశం దొరికినప్పుడల్లా పాకిస్తాన్‌కు నిద్ర పట్టకుండా చేస్తూ తమ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు.

# ఉగ్రస్థావరాలే లక్ష్యంగా దాడులు



- నాలుగు ఎయిర్ బేస్ లు, 9 ఉగ్ర శిబిరాలు, రాడార్ వ్యవస్థలు ధ్వంసం
- 100 మందికి పైగా ఉగ్రవాదులు మృతి
- 45 మంది పాక్ సైనికులూ బలి
- భారత్ కు చెందిన ఐదుగురు జవాన్లు వీరమరణం
- అరేబియా సముద్రం ద్వారా నిఘా ముమ్మరం
- పాక్ లో ప్రతీ వ్యవస్థను నాశనం చేసే శక్తి భారత్ కు ఉంది

:ఘాయ్, అవధేష్, ప్రమోద్ వెల్లడి

**కలంజ్యోతి ప్రతినిధి :** పహల్గామ్ దాడి అనంతరం భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ లో పాక్ లోని పౌర సమాజానికి నష్టం వాటిల్లకుండా అనేక జాగ్రత్తలు తీసుకున్నామని, కేవలం ఉగ్రస్థావరాలను మాత్రమే లక్ష్యంగా చేసుకున్నామని డైరెక్టర్ జనరల్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంవో) లెఫ్ట్ నెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ తెలిపారు. అదే సమయంలో పాక్ సరిహద్దులోని భారత పౌరులను, దేవాలయాలను, ప్రార్థనాలయాలను టార్గెట్ చేసుకున్నదని చెప్పారు. తాము యుద్ధనీతిని ప్రదర్శించామని, పాక్ ఈ నీతిని విస్మరించిందన్నారు. పాక్ లోని నాలుగు ఎయిర్ బేస్ లను పూర్తిగా ధ్వంసం చేశామన్నారు. రాడార్ వ్యవస్థలను నేలకూల్చామన్నారు. ఆదివారం సాయంత్రం ఆపరేషన్ సింధూర్, పాక్ చేస్తున్న ఆరోపణలపై డైరెక్టర్ జనరల్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంవో) లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్, భారత వైమానిక దళం డైరెక్టర్ జనరల్ ఎయిర్ ఆపరేషన్స్ (డీజీ ఎయిర్ ఆప్స్) ఎయిర్ మార్షల్ అవధేష్ కుమార్ భారతి, భారత నేవీ డైరెక్టర్ జనరల్ నావల్ ఆపరేషన్స్ (డీజీఎన్ వో), వైస్ అడ్మిరల్ ప్రమోద్ లు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మొదటి నుంచి జరిగిన పరిణామాలను బయట పెట్టారు. పాక్ ఆరోపణలను ఆధారాలతో సహా చూపెడుతూ తిప్పికొట్టారు.

**100 మంది ఉగ్రవాదులు,**
**40 మంది పాక్ సైనికులు హతం..**

ఆపరేషన్ సిందూర్ లో ముగ్గురు కీలక ఉగ్రవాదులు మృతి చెందగా.. వంద మందికి పైగా ఉగ్రవాదులు మృతి చెందారని చెప్పారు. అదే సమయంలో సరిహద్దు కాల్పుల ఉల్లంఘన నేపథ్యంలో భారత్ వైపు నుంచి జరిగిన కాల్పుల్లో 35నుంచి 45 మంది పాక్ జవాన్లు హతమయ్యారని సమాచారం ఉందన్నారు. అదే సమయంలో భారత్ కు చెందిన ఐదుగురు జవాన్లు వీరమరణం పొందారని చెప్పారు. ఇప్పటికీ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులే ఉన్నాయన్నారు. భారత్ గట్టి నిఘా కొనసాగిస్తుందని చెప్పారు. కాల్పుల విరమణ ప్రకటించాక పాక్ ఉల్లంఘటనలను వివరించారు. వీటిని అడ్డుకున్న తీరును చెప్పారు. డ్రోన్ల కూల్చివేతలను ఆధారాలతో సహా బయటపెట్టారు. దాంతో బలమైన ప్రతిస్పందన ఇవ్వాలని తమకు ఆదేశాలందాయన్నారు. పాక్ ప్రధాని షాబాజ్ పహల్గామ్ దాడిలో ఉగ్రహస్తాన్ని అంగీకరించకుండా భారత్ తో రెచ్చగొట్టే ధోరణికి పాల్పడ్డారని, చైనా పేరు చెప్పి తమను భయపెట్టేందుకు చూశారని అన్నారు.

**ఉగ్రస్థావరాలే టార్గెట్..**

బహవల్పూర్, మురిడ్కే సహా 9 ఉగ్రస్థావరాలను నేలమట్టం చేశామన్నారు. ఈ నేపథ్యంలో భారత్ సైనిక స్థావరాలే లక్ష్యంగా పాక్ చేసిన ప్రయత్నాలను కూడా తిప్పికొట్టామని అధికారులు వివరించారు. భారత రక్షణ వ్యవస్థ సకాలంలో పాక్ దాడులను ఎప్పటికప్పుడు తిప్పికొట్టిందన్నారు. భారత్ వైమానిక దళం కేవలం ఉగ్రస్థావరాలనే లక్ష్యంగా చేసుకుందన్నారు. ఉగ్రశిబిరాలు అంతర్జాతీయ సరిహద్దు లోపల ఉన్నాయని అందుకే వీటిని లక్ష్యంగా చేసుకున్నామని చెప్పారు. 9 ఉగ్రవాద శిబిరాలను ఈ దాడుల్లో ధ్వంసం చేశామని చెప్పారు. పహల్గామ్ దాడి తర్వాత అరేబియా సముద్రంలో భారత్ నేవీ అనేక విన్యాసాలు నిర్వహించి ఆయుధాల పనితీరును మెరుగుపరుచుకుందని తెలిపారు. పాకిస్తాన్ నావికాదళాన్ని కూడా నిరంతరం పర్యవేక్షణలో ఉంచామని చెప్పారు. చివరగా పాక్ లో ఉన్న ప్రతీ వ్యవస్థను నాశనం చేసే శక్తి భారత సైన్యానికి ఉందన్నది తెలుసుకోవాలని డీజీఎంఓ ఘాయ్ వివరించారు.

# తెల్లవారితే చర్యలు..

## మరోసారి వక్రబుద్ధిని చూపిన పాక్..

### భారత్‌లోకి డ్రోన్‌లు


**కలంజ్యోతి ప్రతినిధి :** వక్రబుద్ధిని పాకిస్తాన్ మరో సారి బయటపెట్టింది. సీజ్‌ఫైర్ నిబంధనలనూ ఉల్లంఘించింది. తాజాగా రాజస్థాన్ లోని బర్మార్ లో డ్రోన్‌లు కనిపించాయని ఆ జిల్లా యంత్రాంగం ట్వీట్ చేసింది. ప్రజలంతా అప్రమత్తంగా ఉండా లని, ఇళ్ల నుంచి బయటకు రావొద్దని హెచ్చరికలు జారీ చేసింది. అత్యవసరం అయితే అధికారుల సాయం తీసుకోవాలని సూచనలు చేసింది. బర్మార్ జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం బ్లాక్ అవుట్ విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు పాకిస్తాన్ ఎన్ని దుశ్చర్యలకు పాల్పడినా ధీటుగా స్పందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఇప్పటికే భారత సైన్యం ప్రకటించింది. పాక్ ప్రతిపాదన మేరకే కాల్పుల విరమణపై అవగాహనకు వచ్చామని పేర్కొంది. ఇదే పరిస్థితి నేడు కొనసాగితే తీవ్ర ప్రతి చర్యలు ఉంటాయని హెచ్చరికలు జారీ చేశారు. ఉల్లంఘనలపై దీటుగా స్పందించేందుకు క్షేత్రస్థాయి అధికారులకు సైన్యాధ్యక్షుడు పూర్తి అధికారాలు ఇచ్చారని డీజీఎంవో అధికారి స్పష్టం చేశారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలు సజావుగా నిర్వహించాలి

### కలెక్టర్ అభిలాష అభినవ్

**కలం జ్యోతి, నిర్మల్ :** జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. క్యాంపు కార్యాలయం లో సంబంధిత అధికారులతో ఆమె సమీక్ష సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలను నడిపించాలని సూచించారు. రైతులకు సమస్యలు ఎదురైతే వెంటనే 91829 58858 టోల్‌ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని తెలియజేశారు. ఇప్పటివరకు జిల్లాలో జరిగిన ధాన్యం కొనుగోలు వివరాలను అధికారులతో సమీక్షించిన కలెక్టర్, కొనుగోలు ప్రక్రియను మరింత వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీఎం సివిల్ సప్లయిస్ సుధాకర్, డీఆర్డీవో విజయలక్ష్మి, డీసీఓ రాజమల్లు పాల్గొన్నారు.



## వధూవరులకు ఎమ్మెల్యే ఆశీర్వాదం

**కలంజ్యోతి, నర్సాపూర్ :** నర్సాపూర్ నియోజకవర్గంలో పలు వివాహ వేడుకల్లో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వధూవరులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ అశోక్ గౌడ్ నాయకులు పాల్గొన్నారు.




## హనుమాన్ జయంతి పోస్టర్ ఆవిష్కరణ

**కలంజ్యోతి, మల్యాల :** తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీఆంజనేయస్వామి దేవస్థానంలో జరగబోయే పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాల పోస్టర్ ను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆవిష్కరించారు. అంతకు ముందు ఆలయ ఈవో శ్రీకాంత్ రావు వేడుకలకు ఎమ్మెల్యేను ఆహ్వానించారు. అనంతరం స్థానాచార్యులు కపిందర్, ఉప ప్రధాన అర్చకులు చిరంజీవి స్వామి, ఎమ్మెల్యేకు ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ సునీల్, హరిహరనాథ్ పాల్గొన్నారు.



# చెట్ల కింద నిరీక్షణకు తెర

- నేటి నుంచి మరో 25 సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో స్లాట్ బుకింగ్
- అధిక రద్దీ కార్యాలయాల్లో అదనపు సిబ్బంది నియామకం
- వచ్చే నెల చివరినాటికి రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**కలంజ్యోతి, హైదరాబాద్ :** ప్రజల సమయాన్ని ఆదా చేసేందుకు, రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో కీలక సంస్కరణలకు స్వీకారం చుట్టామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఆస్తుల రిజిస్ట్రేషన్ కు వచ్చే కొనుగోలుదారులు, అమ్మకందారులు గంటల తరబడి చెట్ల కింద నిరీక్షించవలసిన పరిస్థితిని మార్చుతూ, సబ్ రిజిస్టర్ కార్యాలయాలను ఆధునికీకరిస్తున్నట్లు తెలిపారు, స్లాట్ బుకింగ్ విధానాన్ని దశలవారీగా అమలులోకి తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు ఆదివారం ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే గత నెల పదవ తేదీ నుంచి ప్రయోగాత్మకంగా 22 సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ అమలు చేశామని అక్కడ విజయవంతం కావడంతో ఈ నెల 12వ తేదీ నుంచి మరో 25 సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో అమలు చేయబోతున్నామని ప్రకటించారు. వచ్చే నెల చివరినాటికి రాష్ట్రంలోని 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ విధానాన్ని అమల్లోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు వేగవంతమైన, సమర్థమైన సేవలందించడమే లక్ష్యంగా సంస్కరణలు తీసుకురావడమే కాకుండా వాటిని అమలు చేయవలసిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. పని ఒత్తిడి ఎక్కువగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని సులభతరం చేయడానికి, 48 స్లాట్స్ కన్నా ఎక్కువ స్లాట్స్ అవసరం ఉన్న కార్యాలయాలలో ఇప్పుడున్న సబ్ రిజిస్ట్రార్లకు తోడుగా అదనపు సబ్ రిజిస్ట్రార్లను నియమిస్తామని, ఇప్పటికే ప్రయోగాత్మకంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ కార్యాలయంలో అదనంగా ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లు సిబ్బందిని నియమించామన్నారు. విజయవంతమైన ఈ విధానాన్ని ఉప్పల్, మహేశ్వరం, మంచిర్యాల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రవేశపెడుతూ అదనంగా ఒక్కొక్క సబ్ రిజిస్ట్రార్ ని నియమించనున్నట్టు తెలిపారు. స్లాట్ బుకింగ్ విధానాన్ని దృష్టిలో పెట్టుకొని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యస్తికరణ చేస్తున్నామని మంత్రి చెప్పారు. ఇందులో భాగంగా అధిక రద్దీ, తక్కువ రద్దీ ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిని విలీనం చేసి పనిభారాన్ని సమానం చేయడానికి చర్యలు తీసుకున్నామన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే రంగారెడ్డి జిల్లాలోని చంపాపేట, సరూర్ నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల అధికార పరిధి విలీనం విజయవంతం కావడంతో షాద్ నగర్ ఫారూక్ నగర్, సిద్దిపేట (రూరల్) విలీనం చేశామని తెలిపారు.

### నేటినుంచి స్లాట్ బుకింగ్ అమలు కానున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

హైదరాబాద్ ఆర్.ఓ. ఆఫీసు, హైదరాబాద్ ఆర్.ఓ. ఆఫీసు సౌత్ , నారపల్లి, ఘట్కేసర్, మల్కాజిగిరి, ఉప్పల్, కాప్రా, బీబీనగర్, సిద్దిపేట్, సిద్దిపేట్ రూరల్, గజ్వేల్, మంచిర్యాల, పెద్దపల్లి, వరంగల్ ఆర్ఓ కార్యాలయం, జనగాం, ఘన్పూర్, నర్సంపేట, కల్వకుర్తి, నారాయణపేట, మహేశ్వరం, రంగారెడ్డి ఆర్.ఓ. ఆఫీసు, షాద్ నగర్, ఫరూక్ నగర్ , వనస్థలిపురం, శేరిలింగంపల్లి.




# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**కలంజ్యోతి, చెన్నారావుపేట :** మండలంలోని గురిజాల జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో 2002-03 సంవత్సరం విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణంలో కలుసుకున్నారు. నాడు తమకు విద్యా బుద్ధులు నేర్పి తమ అభివృద్ధికి దోహదపడిన గురువులను సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. గురువులతో పాటు కలిసి చదువుకున్న స్నేహితులు అందరూ 22 సంవత్సరాల తరువాత కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్, బ్రహ్మయ్య, సుదర్శన్, ఆనందం, బాబురావు, విజయరాణి, రూపమణి పూర్వ విద్యార్థులు లింగాపురం మాజీ సర్పంచ్ తప్పేట రమేష్, సొసైటీ డైరెక్టర్ ఎడ్ల రవీందర్, గౌడ నాగరాజు, ముత్యాల శ్రీనివాస్, అన్న రాజశేఖర్, పల్లాటి రమేష్, రాజులపాటి అంజన్, గోవిందు కోటి, ఆరె ప్రభాకర్, మర్ద శ్రావణ్, అజ్మీర శ్రీనివాస్, సురేష్, కిషోర్, జగదీష్, శ్రీధర్, అనిల్, పూర్వ విద్యార్థిని, విద్యార్థులు తదితరులు



సీఎం సహాయ నిధి

# గొప్పవరం


## ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**కలంజ్యోతి, గీసుగొండ :** నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి గొప్పవరమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. మండలంలోని కొనయమాకుల రైతు వేదికలో గీసుగొండ, సంగెం 15, 16, 17వ డివిజన్ లకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం పంపిణీ చేశారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. గీసుకొండ మండలానికి చెందిన 116 మంది లబ్ధిదారులకు రూ.40.13లక్షలు, సంగెం మండలానికి చెందిన 116 మంది లబ్ధిదారులకు రూ.41.65లక్షలు, 17వ డివిజన్ కు చెందిన 13 మంది లబ్ధిదారులకు రూ.4.37లక్షల విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా 1740 మందికి రూ.5.65 కోట్ల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార పార్టీ నాయకులు చాడ కొమరారెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బీమగాని సౌజన్య, నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసు, గోపతి రవి యాదవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వధూవరులకు బీఆర్ఎస్ నాయకుల ఆశీర్వదం

**కలంజ్యోతి, భద్రాద్రి కొత్తగూడెం :** బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు భూక్య సంజీవ్ నాయక్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గంలో ఆదివారం పర్యటించారు. టేకులపల్లి మండలం రేగుల తండాలో తేజావత్ మౌనిక రాజేష్, లచ్యతండాలో భూక్యా ఈశ్వర్ కవిత వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో టీఎస్ టీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ రాములునాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు భూక్య మోహన్ రాథోడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ చౌహన్, పీఆర్టీయూ జిల్లా కార్యదర్శి జాటోత్ భాస్కర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు చీమల సత్యనారాయణ, డాక్టర్ యాకూబ్ సేవాలాల్, సేన జిల్లా అధ్యక్షులు శివనాయక్, ధారావత్ కృష్ణానాయక్, జయరాజు సుభాష్, రవినాయక్, విజయ నాయక్, సాయినాయక్, వీరునాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



కలంజ్యోతి 5
సోమవారం 12.05.2025 General News



# హైదరాబాద్ మెట్రోకు అరుదైన గౌరవం

- హార్వర్డ్ వర్సిటీలో మెట్రో ప్రాజెక్టు కేస్ స్టడీ
- హైదరాబాద్ మెట్రోపై హార్వర్డ్ వర్సిటీ పరిశోధనా పత్రం
- హర్షం వ్యక్తం చేసిన మెట్రో యాజమాన్యం

**కలంజ్యోతి, హైదరాబాద్ :** హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు మరో అరుదైన గౌరవం దక్కింది. హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టుపై హార్వర్డ్ యూనివర్సిటీ అధ్యయన పత్రం ప్రచురించింది. శుక్రవారం ఐఎస్ బీ, శనివారం స్టాన్ ఫర్డ్, ఆదివారం హార్వర్డ్ యూనివర్సిటీలు అధ్యయనం చేయడంపై మెట్రో యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. అంతర్జాతీయంగా అత్యంత ప్రతిష్ఠాత్మకమైన మేనేజ్‌మెంట్ విద్యాలయాలు హైదరాబాద్ మెట్రో రైల్ విజయగాథను తమ విద్యార్థుల అధ్యయనానికి పరిశోధనా పత్రాలుగా ప్రచురించినట్లు మెట్రో వెల్లడించింది.

**అరుదైన గౌరవం..**

ఎండీ ఎన్వీఎస్ రెడ్డి సారథ్యంలో మెట్రో రైల్ వ్యవస్థ ఒక ప్రముఖ రవాణా వ్యవస్థగానే కాకుండా మౌలిక వసతుల కల్పనలో ఒక నూతన ఒరవడిని ప్రదర్శించి, పీపీపీ విధానంలో ప్రపంచ వ్యాప్తంగా పేరుగాంచిన ప్రాజెక్టుగా అవతరించిందని హార్వర్డ్ యూనివర్సిటీ తాజాగా వెల్లడించిన పరిశోధనా పత్రంలో స్పష్టం చేసింది. ఈ ప్రాజెక్టు అనేక సవాళ్లను అధిగమిస్తూ, సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు తీసుకెళ్తున్న ఆయన నైపుణ్య శైలిని, నాయకత్వ లక్షణాలను ఈ పత్రంలో ప్రస్తావించారు. హైదరాబాద్ లో ఉన్న ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ స్కూల్ అఫ్ బిజినెస్ ప్రొఫెసర్లు, పరిశోధకులు హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు స్థాపనకు అనుసరించిన ఆలోచనలు, దానిని అమలు చేసిన తీరుపై ఇప్పటికే అధ్యయనం చేశారు. దీనిని హైదరాబాద్ 'మెట్రో - ఆలోచన నుంచి అమలు వరకు' పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్ షిప్ లో ప్రపంచంలోని అతిపెద్ద మెట్రో రైల్ ప్రాజెక్ట్ అనే ఇతివృత్తంతో పరిశోధనా పత్రం రూపొందించింది.

**హార్వర్డ్ బిజినెస్ జర్నల్‌లో చోటు..**

హార్వర్డ్ విశ్వవిద్యాలయం దీనిని ఒక కేస్ స్టడీగా ఎన్నుకొని తమ ప్రతిష్ఠాత్మక హార్వర్డ్ బిజినెస్ జర్నల్‌లో ప్రచురించిందని మెట్రో అధికారులు తెలిపారు. భూసేకరణ సమస్యలు, వివిధ ప్రభుత్వ శాఖల ఆమోదాలు, రాజకీయ ఒత్తిళ్లు, ఆర్థిక సవాళ్లు లాంటి అనేక సమస్యలను ఎండీ ఎన్వీఎస్ రెడ్డి సమర్థ నాయకత్వంతో అధిగమించారు. 'సమర్థమైన ప్రణాళికలు, సున్నితమైన చర్చల ద్వారా హైదరాబాద్ మెట్రోను ప్రపంచస్థాయి అభివృద్ధికి తీసుకువచ్చారని, ప్రతిభాపూర్వకమైన, ధైర్యమైన నిర్ణయాలు, పాలనలో చైతన్యం ద్వారా భారతదేశపు అత్యుత్తమ మెట్రో వ్యవస్థగా హైదరాబాద్ మెట్రో నిలిచింది' అని హార్వర్డ్ వర్సిటీ ప్రముఖంగా ప్రస్తావించింది. ఈ ప్రాజెక్టును విజయవంతంగా అమలు చేయడానికి ఆయన అనుసరించిన విధానం అపూర్వమైనదిగా నిలిచిందని అధ్యయన పత్రం తెలిపింది. విలక్షణమైన ప్రణాళికా తీరు, సాంకేతిక పరిజ్ఞానం, ఆర్థిక విషయాలపై లోతైన అవగాహన, సమస్యలను అధిగమించే నాయకత్వ సామర్థ్యం ఈ ప్రాజెక్టును చరిత్రలో నిలిచిపోయేలా చేశాయని హార్వర్డ్ ప్రచురణ స్పష్టం చేసింది. అతి క్లిష్టమైన పీపీపీ విధానం ద్వారా అమలు చేసిన హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్ట్ పెను సవాళ్లను ఎదుర్కొని నిలదొక్కుకోగలిగిందని ఈ అధ్యయన పత్రం తెలిపింది.



# అశ్వాపురం భారజల కేంద్రంలో మాక్ డ్రిల్



**కలంజ్యోతి, భద్రాద్రి కొత్తగూడెం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో అశ్వాపురం హెవీ వాటర్ ప్లాంట్ల్ దగ్గర మాక్ డ్రిల్ ను శనివారం నిర్వహించారు. ఏదైనా అత్యవసర సమయంలో ఆకస్మిక దాడి జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను డీఎస్పీ రవీందర్ రెడ్డి వివరించారు. భారజల కేంద్రంలో ఉద్యోగులు పనిచేసే చోట, కాలనీలో నివసించే వారి కుటుంబాలు అత్యవసర సమయంలో అలారం సిస్టంను వినియోగించినప్పుడు పాటించాల్సిన జాగ్రత్తలు సూచించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఐఎస్ఎఫ్ కమాండెంట్ అమిత్ కుమార్, ఎస్డీపీఓ మణుగూరు రవీంద్రరెడ్డి, అశ్వాపురం సీఐ జి అశోక్, ఎస్ఐ మధుప్రసాద్, సీఐఎస్ఎఫ్ సిబ్బంది అశ్వాపురం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎల్లమద్ది రవి ఇంటిలో తేనేటి విందు

## హాజరైన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు భూక్యా సంజీవ్ నాయక్

**కలంజ్యోతి, భద్రాద్రి కొత్తగూడెం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎల్లమద్ది రవి స్వగృహంలో తేనేటి విందు కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు భూక్య సంజీవ్ నాయక్ పాల్గొన్నారు. కార్యక్రమంలో టీఎస్ టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ వీరునాయక్, లంబాడి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్ కుమార్ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు భూక్యా మోహన్ రాథోడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సపావత్ బాలకృష్ణ చౌహన్, పీఆర్టీయూ జిల్లా కార్యదర్శి జాటోత్ భాస్కర్ నాయక్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు చీమల సత్యనారాయణ, డాక్టర్ యాకూబ్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు శివనాయక్, జయరాజు, శ్యామ్, విజయ్ నాయక్, సాయి నాయక్, వీరునాయక్ తదితరులు పాల్గొన్నారు.



# 'డ్రాగన్'లో మరో హీరోయిన్..!?

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'డ్రాగన్'. డైరెక్టర్ ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని మైత్రీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్స్‌పై నిర్మిస్తున్నారు. ప్రజెంట్ షూటింగ్ శరవేగంగా జరుగుతున్న ఈ సినిమా నుంచి మూవీ మేకర్స్ వరుస అప్‌డేట్స్ ఇస్తూ సందడి చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. తాజాగా 'డ్రాగన్'కు సంబంధించిన మరో ఇంట్రెస్టింగ్ బజ్ నెట్టింట వినిపిస్తుంది. ఈ సినిమాలో హీరోయిన్‌గా ఇప్పటికే యంగ్ బ్యూటీ రుక్మిణీ వసంత్ ను ఫిక్స్ చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు సెకండ్ హీరోయిన్ గా మరో ముద్దుగుమ్మ పేరు వినిపిస్తుంది. ఇందులో కీలక పాత్ర కోసం బాలీవుడ్ బ్యూటీ శ్రద్ధా కపూర్ ను తీసుకునే ఆలోచనలో ఉన్నారని సినీ వర్గాల నుంచి సమాచారం. అంతే కాకుండా.. శ్రద్ధా కపూర్ పార్ట్ సెకండ్ హాఫ్‌లో ఉండనుందని తెలుస్తుండగా.. ఆ పాత్ర సినిమాకు ప్లెస్ పాయింట్‌గా అవుతుందట. అయితే.. ఇందులో నిజం ఎంత ఉందో తెలియదు కానీ, ప్రజెంట్ ఇందుకు సంబంధించిన పోస్టులు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. ఎన్టీఆర్ అండ్ శ్రద్ధా జోడీ సూపర్‌గా ఉంటుంది అంటూ నెట్టింట కామెంట్స్ చేస్తున్నారు ఫ్యాన్స్.